## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 143

# మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువ వేయబడెనని ఎరుగుదుము.

(Knowning this that our old man is crucified with him)

మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమైన ఎడల, ఆయన పునరుద్ధానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము. ఏమనగా మనమింకను పాపమునకు దాసులము కాకుండుటకు పాప శరీరము నిరర్ధకమగునట్లు మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువ వేయబడెనని ఎరుగుదుము". (రోమా 6:5-6)

అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవునుగాక. దాని వలన నాకు లోకమును, లోకమునకు నేనునూ సిలువ వేయబడియున్నాము (గలతీ 6:14).

ఇప్పుడు నీవు ఎక్కడనుండి ప్రారంభిస్తావు? ఇక్కడ ఎవరైనా ఒక పాపి వున్నట్లయితే, నీవు సిలువ యొద్ద ప్రారంబించుము, అక్కడ నీవు ఆయనతో చనిపోయిన వాడవుగా నిన్ను నీవు లెక్కించుకుంటావు. (1)

క్రొత్త జీవమును తెచ్చుటకు మనము చనిపోవలసియున్నదని మనము తప్పక గ్రహించవలసియున్నది. కాబట్టి ఈ సందర్భము మీద ఆయన ఎంతో చెప్పాడు. మీరు నన్ను చూడగోరినట్లయితే, నీవు తప్పక చనిపోవాలి, నీ స్వార్ధమునకు చనిపోవాలి, అప్పుడు నీవు క్రొత్త జీవితాన్ని తెస్తావు.

ఇప్పుడు మీరు ఆయనను చూడగోరినట్లయితే, నీవు ఎన్నడైనా ఆయనను చూడగోరితే, సంఘములో చేరుటద్వారా, కొన్ని గ్రంధములలోని ఆజ్ఞలను పాటించుట ద్వారా, ఏవో ఒక సంఘములో ఆచారములను పాటించుట ద్వారా నీవు ఆయనను ఎన్నడూ చూడలేవు. నీవు చనిపోయినపుడు ఆయనను చూడగలవు. నీవు కల్వరి యొద్దకు వచ్చినపుడు, నిన్ను నీవు సిలువ వేసుకున్నపుడు, అప్పుడు నీవు యేసును చూస్తావు.

యోహాను 12:20-25లో గ్రీసు దేశస్థులు మేము ఆయనను చూడగోరుచున్నాము.

అనిరి. మొదట, వారితో ఏదైనా చెప్పుటకు ముందుకు యేసు, ఆయనను వారు కనుగొనే స్థలమును వారికి చూపించాడు. అన్యులందరివలె లేక ప్రజలందరివలె, సిలువవొద్ద మీరు యేసును కనుగొంటారు. ఆయనలో మీరు సిలువ వేయబడినపుడు.

ఈ దినమున మనము ప్రతి దానిలో ఆయనను కనుగొనాలని ప్రయత్నించుచున్నాము. ఒక సంఘశాఖలో ఆయనను మనము కనుగొనాలని ప్రయత్నిస్తున్నాము. ఏదో సిద్ధాంతము వల్లించుటద్వారా ఆయనను కనుగొనాలని ప్రయత్నిస్తున్నాము. ఏవో కొన్ని దినములను పాటించుట ద్వారా కొన్ని కర్మకాండలకు లోబడుట ద్వారా మనము ఆయనను కనుగొనాలని ప్రయత్నిస్తున్నాము. ఏదో సిద్ధాంతము వల్లించుట ద్వారా ఆయనను కనుగొనాలని ప్రయత్నిస్తున్నాము. కాని మనము కల్వరి యొద్దకు రానంత వరకు మనము ఆయనను కనుగొనలేము. అక్కడ మనము సిలువ వేయబడి భూమి యొక్క ధూళిలో పడిపోయి, మనము చనిపోయి, అప్పుడు తిరిగి జన్మించియున్నాము. తరువాత మనము యేసు కనుగొంటాము.

ఓ,ఈ దినము చాలా మంది తమ్మును తాము పట్టుకొని వారి స్వంత ఉద్ధేశ్యములను నడిపించుకుంటారు. దానిలో నా మార్గము నాకున్నదంటారు, నేను దీనిని నమ్ముతున్నామంటారు. కాని నీకై నీవు చనిపోయి ఆయనను అంగీకరించనంతవరకు (ఆయన వాక్యమును) నీవు క్రీస్తును కనుగొనలేవు. తరువాతనే నీవు ఆయనను కనుగొంటావు (2).

దేవుడు తన స్వంత ఆలోచనలో ... ఆ గొప్ప ఆత్మయైన దేవుడు ప్రారంభమనునది లేక పూర్వమే, ఆదిలో ఆయన దేవుడైయున్నాడు. మరియు అప్పుడు నీవు ఆయనతో యున్నావని ఎరిగియున్నావా? ఇప్పుడు నీవు ఒక క్రైస్తవుడవై వున్నట్లయితే, అప్పుడునూ నీవు ఆయనతో వుండియున్నావు. ఇప్పుడు అది నిజమైయున్నట్లయితే, దైవత్వము యొక్క సర్వ పరిపూర్ణత యేసుక్రీస్తు అను వ్యక్తి రూప మేర్పరచుకొన్నది (కొలస్సీ 2:9-10). యేసు సిలువ నొద్ద చనిపోయినపుడు, నేను ఆయనతో కూడా చనిపోయాను, ఏలయనగా అప్పుడు నేను ఆయనతో వున్నాను (2తిమోతి 2:11-13), ఏలయనగా ఆయన ప్రత్యక్ష పరచబడిన సంపూర్ణ వాక్యమైయున్నాడు. తరువాత ఆయన ప్రత్యక్ష పరచబడునని ఎరిగియున్నాడు. కల్వరిలో మనము ఆయన యొద్ద పునరుద్ధానములో ఆయనతో కూడా సమాధిలోనికి వెళ్ళియున్నాము, ఆయన పునరుద్ధానములో ఆయనతో కూడా మనము లేచి యున్నాము. మరియు ఇప్పుడు ఆయన ఆత్మద్వారా కృపాసింహాసనమునకు ఆరోహణమై యున్నాము. ఎల్లప్పుడు క్రీస్తు యేసునందు పరలోక స్థలములలో ఆయనతోపాటు కూర్చుండబెట్టబడి. యున్నాము (ఎఫెసీ 2:4-6). ఏలయనగా సహజ సంబంధమైన జీవము (విత్తనము) మొలకెత్తు రీతిగా, నీ తండ్రి యొద్ద నుండి అది మొలకెత్తును. మరలా తండ్రి నుండి తండ్రికి, తండ్రి నుండి తండ్రికి అంకురము వేయుచుండెను. ఆ కారణము చేతనే దేవుడు 5 వేర్వేరు కాలములలో ఏలీయా ఆత్మను వాడుకొనెను. అది ఏమైనది? అది క్రిందికి వ్యాపింపచేయుచున్నది.

నీ తండ్రి ద్వారా నీ సహజమైన పుట్టుకలో, నీతండ్రి లక్షణములు నీకు

ప్రాప్తించునట్లుగానే అది జగత్తు పునాదికి మునుపే దేవుని చేత నిర్ణయించబడిన దేవుని ఆత్మయైయున్నది (2తిమోతి 1:9-10), మరియు దేవుని వాక్యమంతయూ సంపూర్ణముగా, యేసుక్రీస్తుగా పిలువబడే మానవ దేహములో రూపుదాల్చినపుడు, అక్కడ ఆయనలో నా పాపమునకు చెల్లింపు జరుగునట్లు దేవుడు సిద్ధము చేసెను. తరువాత ఆయన పునరుద్ధానములో ఆయనతో నన్ను లేపియున్నాడు. (రోమా 6:4-5). ఇప్పుడు మనము ప్రతి దయ్యము మీద అధికారముతో, ఆధిపత్యముతో ఆయనతో పాటు కూర్చొండబెట్టబడియున్నాము (ఎఫెసీ 2:4-7) ఓ, దేవుడు ఏమి ఇచ్చియున్నాడో నీవు నమ్మగలిగితే చాలును, కాని నీవు అక్కడ కూర్చుండి యుండకపోతే, నీవు దానిని కలిగిలేవు. కాని నీవు అక్కడ కూర్చుండి యుంటే నీవు దానిని ఉపయోగించగలవు. ఏలయనగా నీవు దేనిని చేయుటకు నిర్ణయించబడినావో దానినే చేస్తావు (కొలస్సీ 1:12-15). (3)

దేవుడు యేసుక్రీస్తు శరీరమువైపు చూచినపుడు... గెత్సెమనే తోటలో ఆత్మ ఆయనను విడిచిపెట్టినది, ఆయన ఒక మానవుని వలె చనిపోవలసి యుండెను (మత్తయి 26:36-46) స్నేహితులారా! గుర్తుంచుకోండి, ఆయన దానిని చేయవలసిన పనిలేదు. అది దేవుడైయున్నాడు. దేవుడు ఆ శరీరమును అభిషేకించియున్నాడు. అది మానవ శరీరమైయున్నది. దేవుడు ఆ శరీరమును అభిషేకించియున్నాడు. అది మానవ శరీరమైయున్నది..... ఆయన దేవుడుగా సిలువకు వెళ్ళియుంటే అలాటి మరణమును ఎన్నడూ పొందియుండేవాడు కాదు, ఏలయనగా నీవు దేవుని చంపలేవు. ఆయన దానిని చేయవలసిన పనిలేదు, కాని గుర్తుంచుకోండి, ఆయనలో మనలను దాచుకుని ఆయన సిలువ యొద్దకు వెళ్ళియున్నాడు. చూశారా! ఇంకనూ దేవుడు పెండ్లి కుమారుని నుండి పెండ్లి కుమార్తెను వేరు చేసియుండలేదు. కాబట్టి దేవుడు క్రీస్తు శరీరమువైపు చూచినపుడు, ఆయన ఆడ, మగను (ఇద్దరిని) చూస్తున్నాడు. అదంతయూ ఆ ఒక్క శరీరములో విమోచించబడియున్నది. చూశారా? వారు ఒక్కటైయున్నారు. అదే అదే వాక్యమై యున్నారు. పెండ్లి కుమారుని గూర్చి పలుకబడిన వాక్యమే, పెండ్లికుమార్తెను గురించి మాట్లాడుచున్నది. (4)

అదే దేవుడు కలిగియున్నది. రెండు భిన్నమైన నియమములు. వాటిలో ఒకటి మరణ నియమము. మరొకటి జీవ నియమము. దేవుడు రెండు నియమములను కలిగియున్నాడు. ఆయనను వెంబడించుట, ఆయనను సేవించుట, మరియు ఆయనను ఆరాధించుట జీవమైయున్నది. ఆయనను తిరస్కరించుట మరణమైయున్నది. దేవునిలో రెండు నియమములున్నవి.

ఇప్పుడు సీనాయి పర్వతము నొద్ద ఆ ఆజ్ఞలు మానవాళికి తెలియచేయబడియున్నవి. (నిర్గమ కాండము 20). దేవుడు మోషేకు మరియు ఇశ్రాయేలీయులకు ధర్మ శాస్త్రమును ఇచ్చియున్నాడు. ధర్మ శాస్త్రము వారికి సహాయపడునని కాదు, కాని వారు కేవలము

పాపులని మాత్రమే ధర్మశాస్త్రము వారికి చూపుచున్నది (రోమా 7:7-17). ఆ కాలము వరకు పాపము అనగా ఏమిటో వారు ఎరుగక యుండిరి, అనగా ధర్మశాస్త్రము కలిగి యుందు వరకు (రోమా 5:12-21). శిక్ష లేకుండా ఒక నియమము కాజాలదు. అందుచేత ఆజ్ఞను అతిక్రమించుటయే పాపము, మరియు పాపము వలన జీతము మరణము. అందుచేత దేవుడు వారికి ఒక చట్టము చేయువరకు, అక్కడ వారిపై పాపము ఆరోపించబడి యుండలేదు. ఒక గంటకు 20 మైళ్ళు వేగము మించి వెళ్ళరాదు అను నియమము అక్కడ లేనప్పుడు నీవు 20మైళ్ళ వేగము అక్కడ వెళ్ళవచ్చును. కాని నీవు అంత వేగము వెళ్ళరాదని చట్టము వున్నపుడు. అప్పుడు అక్కడ ఒక శాసనము ఉన్నది, మరియు దాని వెనుక ఒక శిక్షయు ఉన్నది. (రోమా 6:23)

ఇప్పుడు మరణ శాసనము అనగా సీనాయి పర్వతము మీద ఇవ్వబడిన ఆజ్ఞలైయున్నవి, అవి మనిషికి అతడు పాపి అని, మరియు దేవుని శాసనము అతడు ఉల్లఘించి చనిపోవునని అవి చెప్పుచున్నవి (యెహేజ్కేలు 18:20). కాని, ధర్మ శాస్త్రములో రక్షణలేదు. అది కేవలము పోలీసు వలె నిన్ను జైలులో వేయును. జైలు నుండి బయటకు తెచ్చుటకు దానిలో ఏమియు లేదు కాని, ఆయన మరొక చట్టమును ఇచ్చియున్నాడు. అది కల్వరి సిలువలో (యోహాను 19:17-30). అక్కడ పాపము క్రీస్తులో లెక్కించబడియున్నది. (యెషయ 53:5-6, 2కొరింథి 5:18-19). మరియు అక్కడ నీ పాపమునకు పరిహారము చెల్లించబడియున్నది. అది చట్టము లేకుండా కాదు, కానీ దేవుని యొక్క ముందు నిర్ణయము ద్వారా, నిన్ను గూర్చిన దేవుని యొక్క ముందు జ్ఞానము ద్వారా మీరు రక్షించబడియున్నారు (ఎఫెసీ 2:8-9) (5).

ఆ గొప్ప కాపరి సిలువలో మొత్తబడినపుడు, ఆ గొప్ప గొఱ్ఱెల ప్రవక్త అక్కడ మొత్తబడినపుడు, ఆయన అన్నాడు, సమాప్తమైనది (యోహాను 19:25-30). ఆ క్షణమందే, ఈ కాపరి కొట్టబడిన క్షణమందే అంతా సమాప్తమైనది. పాపము పరిష్కరించబడినది, ఇక పాపము ఎంత మాత్రము లేదు. వారు పరిశుద్ధులైయున్నారు. పరిహారము చెల్లించబడినది. జగత్తు పునాధికి ముందే నిర్ణయించబడి, జీవ గ్రంథములో ఎవరి పేర్లు వ్రాయబడియున్నవో, యేసు సమాప్తమైనదని సిలువలో చెప్పిన క్షణమందే అంతా సమాప్తమైపోయినది (ప్రకటన 13:8). (6)

తన స్వంత నియమము (మరణము) ప్రకారము చనిపోవుటకు, తన్నుతాను తిరస్కరించుకొనుట ద్వారా తప్పిపోయిన తన భార్యను విమోచించుటకు, తానే స్వయముగా దేవునిగా వుండుటకు, సంపూర్ణ సంకల్పము కలిగియున్నాడు. (7)

నీవు రోగివైన ఎడల నిన్ను బాగుచేయాలని నాకున్నది, కానీ ఏ మనిషి ఆ పని చేయలేదు. అది ముందే జరిగిపోయినది. స్వస్థత నీలోనే యున్నది. అది దేవుడు కల్వరిలో యేసుక్రీస్తునందు ముగించిన కార్యముపైయుంచిన నీ విశ్వాసమైయున్నది (కొలస్సీ 2:13

15), మరియు దానికి బయట ఏ స్వస్థతా లేదు. దానికి బయట ఏ రక్షణ లేదు. ఒక సంఘశాఖ కాదు. ఒక కర్మకాండ కాదు, దేనిలో రక్షణలేదు. యేసుక్రీస్తు మన అతిక్రమ క్రియలను బట్టి ఆయన గాయపరచబడెను, ఆయన పొందిన గాయముల వలన మీరు స్వస్థత నొందితిరి. మన అతిక్రమములను బట్టి ఆయన గాయపరచబడెను. అతిక్రమములు, ఆయన పొందిన గాయములచేత దెబ్బలు) మీరు స్వస్థత నొందితిరి. అంతా గత కాలములో జరిగినది. (యెషయా 53:4-5)(1 పేతురు 2:24). (8)

ఇప్పుడు అదే ఈ విషయము నీవు దేవుని కుమారుడివైతే, నేను దేవుని కుమారుడనైతే, లేక నేను ఒక దేవుని కుమార్తెనైతే ఆదినుండియు నుండియే మనము దేవునిలో వున్నాము. మరియు యేసు సంపూర్ణ వాక్యమైనపుడు, అపుడు మనము ఆయనలో వున్నాము. ఒక విత్తనము రూపములో. ఆయన సిలువ వేయబడినపుడు, మనము ఆయన దేహమందు సిలువ వేయబడినాము ( రోమా 6:6) ఆయన మృతులలో నుండి లేచినపుడు మనమును ఆయనతో లేచియున్నాము. దానిని మనము ఇప్పుడు గుర్తించినందున ఇప్పుడు మనము క్రీస్తు యేసుతో కలిసి పరలోక స్థలములలో కూర్చుండియున్నాము (ఎఫెసీ 2:4-7). మనము దేవుని కుమారులము కుమార్తెలమైతే మనము దేవుని పిల్లలమైయున్నాము, అప్పుడు మనము దేవుని గుణ లక్షణములైయున్నాము. (గలతీ 4:6) అప్పుడు మనము నిత్య జీవమును కలిగియున్నాము. దేవుడు ఒక్కడే నిత్య జీవము గలవాడైయున్నాడు. అప్పుడు ఆదినుండియే మనము ఆయనలో ఉండియున్నాము. మరియు యేసు సంపూర్ణ వాక్యమై యున్నప్పుడు మనము ఆయన వాక్యములో భాగమై యున్నాము (1 యోహాను 1:1-3, 14).

ఆమెన్. అక్కడే నీవు వున్నావు. నీవు అక్కడ వున్నపుడు ఏ దయ్యము, ఏ శక్తులు, ఏదియూ దానిని కదిలించలేదు. అది ఆత్మకు కట్టుకొయ్యయైవున్నది. (9)

కాని నిజమైన, దేవుని చేత నిర్ధేశించబడిన, నిజమైన జన్యువు, ఆ నిజమైన విత్తనము, ఒక దేవుని యొక్క ఆత్మ జగత్తు పునాది ముందు నుండియే దేవునిలో ఉన్నది..... గుర్తుంచుకోండి, ఈ రాత్రి దేవుని నిజమైన ఆత్మ నీలో కలిగిన నీవు, ఇక్కడ క్రీస్తుతో యున్నావు. ఏలయనగా ఆయన సంపూర్ణమైన వాక్యమైయున్నాడు. ఆయన శరీరములో వున్న దైవత్వము యొక్క సర్వపరిపూర్ణతయైయున్నాడు (కొలస్సీ 2:9-10). దేవుడు క్రీస్తులో వున్నాడు, లోకమును తనతో సమాధాన పరుచుకొనుచున్నాడు (2 కొరింథి 5:18-19). మీరు దానిని నమ్ముచున్నారా? చూడండి ఆయన క్రీస్తులో యున్నాడు. ఇప్పుడు నీవు దేవునిలో ఒక జన్యువు, ఒక వాక్యము, ఆదినుండి వున్న ఒక గుణ లక్షణముగా వున్నట్లైతే, అప్పుడు నీవు భూమి మీద ఆయనతో నడిచియున్నావు, భూమి మీద ఆయనతో మాట్లాడియున్నావు, నీవు భూమి మీద ఆయనతో శ్రమపడియున్నావు, కల్వరిలో ఆయనతో పాటు చనిపోయివున్నావు, మరియు ఆయనతో పాటు తిరిగి లేచియున్నావు, మరియు

ఇప్పుడు క్రీస్తు యేసు పరలోక స్థలములలో ఆయనతో పాటు కూర్చుండబెట్టబడియున్నావు. ఆయనతో సహవాసము చేయుచున్నావు. (వాక్యముతో). అది నీ ఆత్మలోనికి భుజించబడుచూ ఉండగా, అది మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలన జీవించును (మత్తయి 4:1-4). (10)

మీరు చూడండి, నీవు దేవుని ముందు జ్ఞానములో ఉన్నట్లైతే, అప్పుడు నీవు దేవునిలో భాగముగా మారుచున్నావు. నీవు దేవుని కుమార్తెగా దేవుని కుమారుడుగా ఉండే ఒకే ఒక మార్గము, నీవు దేవునిలో ఒక భాగమై ఉండవలసియున్నది, నీవు లేకుండా దేవుడు సంపూర్ణుడు. కాడు. అలాగేయైయున్నాడు. అది నిజము. కారణము ఒక్కరేవున్నారు, నిత్య జీవము యొక్క ఒకే ఒక మూలమున్నది, అది దేవుడైయున్నాడు, ఆయన మాత్రమే నిత్య జీవమును కలిగియున్నాడు (కీర్తనలు 36:9) చూశారా? ఇప్పుడు మీరు ఆయనలో భాగమైయున్నారు. లేక ప్రారంభము నుండి మీరు ఆయన ఆలోచనలో ఉన్నారు. అది, కారణము ఆదిలో ఆయన మీ గురించి తలంచియున్నాడు, అది మిమ్మును ఆయన వైపు చిన్నగా లాగునట్లు చేసినది. అదే బ్రతికించబడవలసియున్నది. కొందరు ఎన్నడూ బ్రతికించబడరు, ఎందుకనగా అది వారిలో లేదు, అది అంతే (11)

ఎవరు రక్షించబడతారో, ఎవరు రక్షించబడరో దేవుడు ముందే సమస్తము ఎరిగిన వాడై, దిగివచ్చి, తన జీవము ద్వారా, మరణము ద్వారా, పరదైసు ద్వారా, పాతాళము లోనికి శత్రువును తరిమియున్నాడు (ఎఫెస్సీ 4:8-10) మరియు మహిమ నుండి పాతాళము వరకు (ఫిలిప్పీ2:5-11) నరకపు శక్తులను జయించి, సాతాను నుండి తాళపు చెవులను లాగుకొని తిరిగిలేచి మనలను దేవుని కుమారులుగా కుమార్తెలుగా తిరిగి మానవాళిని పునరుద్ధరించియున్నాడు (ప్రకటన 1:17-18)

యేసు ఎక్కడ వధించబడియున్నాడు? కల్వరిలోనా? కాదండి, యేసు జగత్తు పునాధికి ముందే వధించబడినాడు. ఇదిగో దేవుని గొఱ్ఱపిల్ల, జగత్తు పునాధికి ముందే వధించబడియున్నది (ప్రకటన 13:8). దేవుడు ఆదిలో పాపమును చూచినపుడు, ఏమి జరిగియున్నదో ఆయన చూచియున్నాడు, ఆయన వాక్యమును పలుకగా, జగత్తు పునాదికి ముందే యేసు వధింపబడియున్నాడు. జగత్తు పునాదికి పూర్వమే దేవుని మనస్సులో గొఱ్ఱెపిల్ల వధించబడినపుడు, (బైబిలు ప్రకారము నిర్ణయించబడిన ప్రతి ఒక్కరు రక్షించబడియున్నారు (ప్రకటన 17:8) అప్పుడు నీవును రక్షణలో చేర్చబడియున్నావు. కాబట్టి నీవు దాని గురించి ఏమి చేయబోవుచున్నావు? (12)

నీవు ఆయనలో అక్కడ ఒక తలంపుగా వున్నావు, ఇప్పుడు ఒక వ్యక్తిగా ఆయనతో సహవాసము చేయగలవు. చూశారా? అదిలో మీరు మీ తండ్రులతో యున్నట్లుగానే, కాని ఇప్పుడు మీరు కుమారులు, కుమార్తెలు, కాబట్టి మీ తల్లిదండ్రులతో సహవాసము చేయగలరు. ఇప్పుడు మనము దేవుని కుమారులము కుమార్తెలమైయున్నాము. మన తండ్రితో (దేవునితో) సహవాసము చేయగలము. చూశారా! అది ఎంత రమ్యముగా

వున్నదో, మీరు దానిని యిష్టపడరా? అప్పుడు నీవు ఆయనవలె మారతావు. (రోమా 8:28-30).

మరియు మనము కుమారులమైతే, మన గుణలక్షణములు ఆయన రూపములోనే ప్రారంభము నుండి వుండియున్నవి.

గుర్తుంచుకోండి, ప్రారంభం నుండి మీరు ఆయనలో యుంటే, యేసు (దేవుడు) శరీర ధారియై మనమధ్య నివశించాడు (1 యోహాను 1:1-3, 12-18), అప్పుడు నీవు ఆయనలో వుండి, ఆయన పొందిన అవమానములలో నీవు ఆయనతో నిలబడియున్నావు. నీవు ఆయనతో కల్వరిలోనికి వెళ్ళావు. ఆయనలో నీవు చనిపోయావు. నీవు ఆయనతో తిరిగి లేచావు. ఇప్పుడు ఆయనతోపాటు పరలోక స్థలములలో కూర్చుండి యున్నావు (కొలస్సీ 2:11-15) (13).

యేసు, ఆ దేహములో శ్రమపడినపుడు, ఆమె శ్రమపడినది... కారణము ఒక పురుషుడు ఒక స్త్రీ ఒకే వ్యక్తియైయున్నారు. ఆదాము నుండి హవ్వ తీయబడియున్నది. (ఆది కాండము 2:18-25), మరియు సంఘము... ఏమి జరిగినది? దేవుడు ఆదాము ప్రక్కను చీల్చి ఒక సాటియైన సహాయమును తీసెను, అదే వధువు. ఆ విధంగానే, దేవుడు కల్వరిలో యేసు ప్రక్కను చీల్చి వధువును బయటకు తెచ్చెను.

గుర్తుంచుకోండి, ఆ శరీరము చనిపోవు వరకు వధువు ఆ శరీరము నుండి తీయబడలేదు. ఆయన ముందే చనిపోయి యుండెను. ఆయన కాళ్ళను విరుగగొట్టుటకు వారు వచ్చియుండిరి. ప్రవక్త అన్నాడు, ఆయన ఎముకలలో ఒకటి విరువబడదు. కాబట్టి వారు ఆయన పాదములను విరుగగొట్టకుండా ఆసుత్తెను వెనుకకు తీసిరి, అపుడు ఒకడు పరిగెత్తుకుని పోయి, ఒక ఈటెతో, ఆయన ప్రక్కను (ఆయన గుండె గుండా) పొడిచెను. అప్పుడు రక్తమును, నీరునూ కారెను, ఆయన అంతకు మునుపే చనిపోయి యుండెను (యోహాను 19:31-37). ఆయన మరణము ద్వారా ఆయన దేహములో ఆమె ముందే విమోచించబడియుండెను, అందుచేత వధువు ఇంక ఎంత మాత్రము శ్రమలలో భాద పడుట అనునది లేదు. చూశారా, ఆమెలోనికి వెళ్ళిపోయినది. కాని, కేవలము ఆయనను నమ్మి సంఘశాఖల సిద్ధాంతములను తీసుకొనిన అన్య సంఘము శ్రమల లోనికి వెళ్ళును... (14)

ఆయన మరణములో నేను గుర్తించబడి యున్నాను. కల్వరిలో ఆయన చనిపోయినపుడు, నేను ఆయనతో కూడ చనిపోయియున్నాను. మరియు ఈష్టరు ఉదయమున తన పునరుద్ధాన శక్తితో ఆయన తిరిగి లేచినపుడు, నేనును ఆయనతో తిరిగి లేచియున్నాను. నేను దానికి సాక్షినైయున్నాను. నేను కల్వరిలో ఆయనతోపాటు చనిపోయాను. ఈష్టరు ఉదయమున ఆయనతో తిరిగి లేచియున్నాను. హల్లెలూయ, నేను ఆయనలో భాగముగా ఉండుటకు, ఆయనతో నేను గుర్తించబడవలసియున్నది. ఆయన మరణములో నేను ఆయనతో గుర్తించబడియున్నాను. ఆయన శ్రమలో నేను

ఆయనతోపాటు గుర్తించబడియున్నాను. సంఘశాఖలు ఆయనను త్రోసివేసినపుడు అక్కడ ఆయనతో నేను గుర్తించబడియున్నాను.. ఆయనను వదిలించుకోవాలని, వారు ఆయనను దేవాలయము నుండి తరిమి వేసినపుడు. నేను ఆయనతో గుర్తించబడియున్నాను. నేను అక్కడ ఆయనతో యున్నాను. ఆయన మరణములో అక్కడ ఆయనతో వున్నాను. పునరుద్ధానములో ఆయనతో లేచియున్నాను. (15).

నేను గత రాత్రి చెప్పినట్టుగా నేను క్రైస్తవుడనైనచో, బైబిల్లోని ప్రతి ఒక్క వ్యక్తితో నేను గుర్తించబడవలసియున్నది. నేను నోవహుతో ఆ దినములలో నిలబడి బోధించి ప్రజలను హెచ్చరించవలసియున్నది. అది నిజము. కర్మెలు పర్వతము మీద ఒంటరిగా నిలబడిన ఏలియాతో నేను నిలబడవలసియున్నది. నేను కల్వరిలో ఆయనతో నిలబడి, నాకు నేను నా తలంపులకు సిలువ వేయబడవలసియున్నది. (గలతీ 2:19-21) ఈస్టరు ఉదయమున ఆయనతో, అన్నిటిపై విజయోత్సాహముతో తిరిగి లేపబడవలసి యున్నది. లోకములోని శరీర సంబంధమైన ప్రతిదానిలో నుండి పైగా ఆయనతో లేపబడవలసియున్నది. (16).

ఆయనలో మోషే వున్నాడు, ఆయనలో యెహోషువా ఉన్నాడు, మరియు నీవు ఆయనలో వున్నట్లయితే (1కొరింథి 12:13) జగత్తు పునాదికి మునుపే నీవు ఆయనలో వున్నావు. దేవుని కుటుంబము, నీవు ఆయనతో శ్రమపడియున్నావు. నీవు ఆయనతో మరణించి యున్నావు. నీవు ఆయనతో సిలువకు వెళ్ళి యున్నావు. ఆయనతో తిరిగి లేచియున్నావు.. లోకమునకు వెలుగైన ఈ యుగపు వర్తమానమును ఈలోకమునకు ప్రతిబింబింపచేయుచూ, పరలోక స్థలములలో కూర్చుని, ఇంకను నీవు ఇప్పుడు ఆయనతో వున్నావు (మత్తయి 5:14- 16). (17).

References:


1. షాలోమ్ (64-0112) పేరా 197
2. అయ్యా, మేము యేసును చూచెదము (61-1224) పేజి. 15.
3. ఈ చెడ్డ యుగపు దేవుడు. పేరా. 67-68
4. అది కూర్యోదయము పేజి. 34
5. దేవుడు ఎన్నుకొనిన ఆరాధన స్థలం. (65-0220) పేరా. 21-23
6. గొర్రెల కాపరులకే ఎందుకు కనబడవలెను. పేరా. 181.
7. మర్మమై ఉన్న క్రీస్తు పేజి. 26
8. నమ్మలేని నిజం. (65-0117) పేరా. 25

9. క్రీస్తు తన సొంత వాక్యంలో ప్రత్యక్షమాయెను. పేరా. 28.
10. ప్రవచనం ద్వారా తేటపరచబడిన ఆధునిక సంఘటనలు
11. నీ సొంత బుద్ధి మీద ఆధార పడకుము. పేరా. 17.
12. హెబ్రీ 7వ. అధ్యా. భాగం. 1. పేజి 298/324
13. రూపాంతరపరచు శక్తి. పేజి. 297
14. ప్రశ్నలు - జవాబు (64-0823) పేజి. 953
15. గుర్తించబడిన దేవుని మహోన్నత కళాఖండము. పేరా. 78.
16. కోత కాలము. పేరా. 201.
17. దేవుడు ఏర్పరచిన ఒకే ఆరాధన స్థలము. (65-1123వీ). పేరా. 271.

**Translator : Pastor Daniel Kattupalli,**

Kuntamukkala, Krishna Dt, A.P. India

Spiritual Bulding Stone No. 143
from the Revealed Word of this Hour, compiled by :
Pastor Gerd Rodewald, Friendenstr.
69, D-75328 Schomberg, Germany.